ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10-06-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత 11 సంవత్సరాలలో దేశంలో విభిన్న రంగాలలో వేగవంతమైన పరివర్తనలు సంభవించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. యువత ప్రతిభ సాంకేతిక ఆవిష్కరణల బలం ద్వారా మన దేశం సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో ప్రపంచ నేతగా ఎదుగుతోందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.
3. భారత వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి తీసుకెళ్లే ఆక్సియం-4 మిషన్ ప్రయోగం వాతావరణం అనుకూలంగా లేని కారణంగా రేపు సాయంత్రానికి వాయిదా పడింది.
4. కర్ణాటక, కేరళ, మాహే, ఒడిశా, రాయలసీమ, తమిళనాడు పుదుచ్చేరి, కారైకల్, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

--------------------

**PM**

గత 11 సంవత్సరాలలో 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి భాగస్వామ్యంతో దేశంలో విభిన్న రంగాలలో వేగవంతమైన పరివర్తనలు సంభవించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం 11 సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే మార్గదర్శక సూత్రం ద్వారా విప్లవాత్మక సంస్కరణలను అమలు చేసిందని ప్రధాన మంత్రి మోదీ వివరించారు. ఈనాడు మన దేశం ప్రధాన ఆర్థిక వ్యవస్థగా వేగంగా అభివృద్ధి చెందడమే

కాకుండా వాతావరణం విషయాలలో చర్య,  డిజిటల్ ఆవిష్కరణ వంటి ముఖ్యమైన అంశాలలో కీలకమైన ప్రపంచ గొంతుక అయిందని నరేంద్ర మోదీ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**HM-COMPENSATION**

జమ్మూ కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో దెబ్బతిన్న 2,060 ఇళ్లకు ప్రభుత్వం అదనంగా 25 కోట్ల రూపాయలను అందిస్తుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత సరిహద్దు జిల్లాల్లో పాకిస్తాన్ దాడుల వల్ల దెబ్బతిన్న ఇళ్లకు అదనపు పరిహారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. పూర్తిగా దెబ్బతిన్న ప్రతి ఇంటికి 2 లక్షల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ప్రతి ఇంటికి లక్ష రూపాయల చొప్పున అదనపు పరిహారం ఇస్తామని ప్రధానమంత్రి ప్రకటించినట్లు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయాన్ని మంత్రిత్వ శాఖ త్వరగా అమలు చేయనుంది. పంజాబ్ సరిహద్దు ప్రాంతాలలో కూడా ఇలాంటి పరిహారమే అందించనున్నారు.

**NSD**

-----------------------

**NIRMALA- GC MEETING**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ పెట్టుబడులు, మౌలిక సదుపాయల సంస్థ (NIIF) పాలక మండలి 6వ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో, ఆర్థిక శాఖ మంత్రి ఇతర GC సభ్యులు NIIF పనితీరు, ప్రస్తుత నిధి కీలక మార్గదర్శకాలపై చర్చించారు. తదుపరి తరం నిధుల స్వభావం, పరిమాణం, మూలధన సేకరణ అన్వేషణకు  కొత్త మార్గాలతో సహా, ప్రస్తుత వ్యూహం, భవిష్యత్తు పై కూడా వారు చర్చించారు.

**NSD**

-----------------------

**BIRLA - IIT**

మన దేశం యువత ప్రతిభ సాంకేతిక ఆవిష్కరణల బలం ద్వారా సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో ప్రపంచ నేతగా ఎదుగుతోందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. IIT జోధ్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ.... సామాజిక, ఆర్థిక, సాంకేతిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడంలో మన దేశ యువత అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. దేశ పురోగతిని రూపొందించడంలో భారతీయ యువత పోషిస్తున్న కీలక పాత్రను బిర్లా వివరిస్తూ, దేశాభివృద్ధి కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం కొనసాగించాలని ఆయన కోరారు. దేశంలోని యువత ఉద్యోగార్థుల స్థాయి నుండి ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని, ఈ పరివర్తనలో IITలు కీలక పాత్ర పోషిస్తున్నాయని బిర్లా పేర్కొన్నారు.

**NSD**

------------------------

**SHIVARAJ SINGH CHOWHAN**

వ్యవసాయ రంగంలో వృద్ధి సాధించకుండా దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారలేదని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో జరిగిన వికిసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆహార భద్రత సాధించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం భవిష్యత్ తరాల కోసం నేలను రక్షించడంపై ఆయన మాట్లాడారు....

**---------- బైట్ శివరాజ్ సింగ్ చౌహాన్ ---------**

**NSD**

------------------------

**JITENDRA SINGH-UNESCO FRANCE**

భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, యునెస్కో అంతర్ ప్రభుత్వ సముద్ర విషయాల కమిషన్ (IOC) కార్యనిర్వాహక కార్యదర్శి విదర్ హెల్గెసెన్ నిన్న ఫ్రాన్స్‌లోని

నైస్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సముద్రాల పరిరక్షణపై ప్రపంచ సముద్ర పరిశీలన సామర్థ్యాలను పెంపొందించడంపై ఈ సమావేశంలో దృష్టి సారించారు. ఉపగ్రహ ఆధారిత సాంకేతికతలు ఇన్-సిటు పరిశీలన వ్యవస్థల ద్వారా సహకరించడానికి మన దేశం సంసిద్ధతను వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, హిందూ మహాసముద్రం శాస్త్రీయ అవగాహనను మెరుగుపరచడానికి, ముఖ్యంగా వాతావరణ అధ్యయనాలు, రుతుపవనాల అంచనాపై మన దేశం చేస్తున్న కృషిని వివరించారు.

**NSD**

------------------------

**AXIOM - 4**

భారత వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి తీసుకెళ్లే ఆక్సియం-4 మిషన్ ప్రయోగం వాతావరణం అనుకూలంగా లేని కారణంగా ఒక రోజు వాయిదా పడిందని ఇస్రో చైర్మన్ వి నారాయణన్ చెప్పారు. ఈ ప్రయోగం తిరిగి రేపు సాయంత్రం ఐదున్నరకు ప్రారంభమవుతుందని సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. ఈ చారిత్రాత్మక మిషన్ ద్వారా అమెరికా, భారత్, పోలాండ్, హంగేరీకి చెందిన నలుగురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లడానికి దిగువ భూ కక్ష్యలో (LEO) ప్రయాణిస్తారు. 14 రోజుల శాస్త్రీయ మిషన్ కోసం వారు అంతరిక్షంలోకి వెళుతున్నారు. ఆక్సియం-4 (AX-4) మిషన్‌లోని నలుగురు వ్యోమగాములలో భారతదేశానికి చెందిన సుభాన్షు శుక్లా, పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కి, హంగేరీకి చెందిన టిబోర్ కాపు, అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్ ఉన్నారు. ఈ వ్యోమగాములు 31 దేశాల కు చెందిన దాదాపు 60 శాస్త్రీయ అధ్యయనాలను నిర్వహిస్తారు, వీటిలో ఇస్రో నేతృత్వంలోని అనేక ముఖ్య పరిశోధన ప్రాజెక్టులు ఉన్నాయని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. కాగ ఈ సందర్భంగా వ్యోమగామి శుబాంశు సఉక్లా మాట్లాడుతూ...

**------------- బైట్ శుభాంశు శుక్లా -----------**

**NSD**

------------------------

**REV. KACHIGUDA RAILWAY STATION**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ముఖభాగం లైటింగ్‌ను ప్రారంభించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ భవనం 1916లో నిజాం కాలంలో నిర్మించిన గోతిక్ శైలి నిర్మాణం. ఈ లైటింగ్ ను పర్యాటక మంత్రిత్వ శాఖ 2.23 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ మెరుగైన లైటింగ్ వేలాది మంది రోజువారీ ప్రయాణికులు స్టేషన్ నిర్మాణ వారసత్వాన్ని బాగా అభినందించడానికి వీలు కల్పిస్తుందని, సెంట్రల్ సిటీ ప్రాంతం దృశ్య ఆకర్షణను పెంచుతుందని అన్నారు.

అంతకుముందు కిషన్ రెడ్డి అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

------------------------

**IMD-WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, ఒడిశా, రాయలసీమ, తమిళనాడు పుదుచ్చేరి, కారైకల్, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం, అండమాన్, నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మరాఠ్వాడ, రాయలసీమ, మధ్య మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో కూడా రాబోయే 2 రోజుల్లో మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, జమ్మూ, కాశ్మీర్, లడఖ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లలో ఈరోజు వడగాడ్పులు , బీహార్, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం, పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీర ప్రాంతాలలో ఈరోజు వేడి తేమతో కూడిన వాతావరణం ఉండే అవకాశం ఉందని IMD తెలిపింది.

**NSD**

------------------------

**NAVY-RESCUE OPERATION**

భారత నావికాదళం, కోస్ట్ గార్డ్ సమన్వయంతో నిర్వహించిన సహాయ రక్షణ చర్యలో సింగపూర్ కు చెందిన MV వాన్ హై 503 నౌకలోని 22 మంది సిబ్బందిలో 18 మందిని రక్షించారు. ఈ నౌకలోని అంతర్గత కంటైనర్ పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించినట్లు నిన్న ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఈ సంఘటన జరిగినట్లు సమాచారం అందిందని భారత నావికాదళం తెలిపింది.

**NSD**

------------------------

Prime Minister Narendra Modi has said the country has witnessed rapid transformations across diverse sectors in the last 11 years, powered by the collective participation of 140 crore Indians. As the NDA government at the Centre completed 11 years in office, Prime Minister Modi emphasized that, under the guiding principle of Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas, the Centre has delivered pathbreaking reforms with speed, scale and sensitivity. In a social media post, Mr Modi said that the country today is not just the fastest-growing major economy, but also a key global voice on pressing issues like climate action and digital innovation.

**<><><>**

Union Agriculture Minister Shivraj Singh Chouhan said that the country can not become a developed nation without achieving growth in agriculture sector. The Minister was addressing farmers at the Viksit Krishi Sankalp Abhiyan event held in Ranga Reddy district in Telangana. He emphasised on achieving food security, increasing farmers income and protecting the soil for future generations.

**[S/B-SHIVRAJ SINGH CHAUHAN - 23 SECS]**

**<><><>**

**SHUKLA::ANJALI MP-I 10.06.2025**

**AXIOM - 4**

The launch of Axiom-4 mission, that would carry India's astronaut Shubhanshu Shukla to space has been postponed by a day due to bad weather. In a social media post, ISRO Chairman V Narayanan said that the targeted time of the launch is 5:30 PM IST tomorrow. This historic mission will carry four astronauts from the US, India, Poland, and Hungary to the International Space Station (ISS) for a 14-day scientific mission in Low Earth Orbit (LEO). The four astronauts on the Axiom-4 (AX-4) mission are Subhanshu Shukla from India, Sławosz Uznański from Poland, Tibor Kapu from Hungary, and Peggy Whitson from the US. The astronauts will carry out around 60 scientific studies from 31 countries, including several groundbreaking research projects led by ISRO. More from our correspondent:

**CB/JOY/CHENNAI/MAIL/0404**

**SHUKLA** **MP-I**

**10.06.2025**

**BIRLA - IIT**

Lok Sabha Speaker Om Birla has said that India is emerging as a global leader in addressing contemporary challenges through the strength of its young talent and technological innovation. Speaking at IIT Jodhpur, Mr Birla lauded the contribution of India’s youth in propelling social, economic, and technological advancement. Highlighting the pivotal role of Indian youth in shaping the nation’s progress, he urged them to continue harnessing cutting-edge technology for the betterment of the country. Mr Birla noted that the youth of India are increasingly transitioning from job seekers to job creators, with IITs playing a crucial role in this transformation. He said, Graduates from IITs have significantly contributed to strengthening the country’s startup ecosystem and economic development. Mr Birla added that the global demand for skilled and innovative Indian youth is a testament to their growing impact, and encouraged them to become active stakeholders in the journey towards a Viksit Bharat.

During his visit, the Lok Sabha Speaker inaugurated the state-of-the-art Lecture Hall Complex – II at IIT Jodhpur. He emphasized the importance of integrating modern scientific advancements with India’s rich spiritual heritage, stating that this balanced approach promotes ethical, inclusive, and sustainable growth. Mr Birla said, India is moving forward by combining its scientific capabilities with spiritual wisdom, charting a path

toward holistic national advancement.

The Lok Sabha Speaker also highlighted India's strides in achieving self-reliance across various sectors — from manufacturing toys to producing defence equipment. He said that the country's robust digital ecosystem has further fueled the vision of Atmanirbhar Bharat.

**DD NEWS/PIB/0520**

**SHUKLA MP-I**
**10.06.2025**

**HM-COMPENSATION**

The Government will facilitate an additional provision of 25 crore rupees for 2,060 houses damaged in border areas. This comes after Prime Minister Narendra Modi's announcement regarding additional compensation for houses damaged by Pakistani shelling in the border districts of Jammu and Kashmir following Operation Sindoor. The Ministry of Home Affairs in a statement said that the Prime Minister announced additional compensation of 2 lakh rupees for each fully damaged house and one lakh rupees for each partially damaged house. The Ministry has ensured swift implementation of this decision. Similar compensation will also be provided in the border areas of Punjab.

**CB/PALLAVI/0415**

**SHUKLA MP-I 10.06.2025**
**NAVY-RESCUE OPERATION**

Indian Navy, in a closely coordinated Search And Rescue operation with the Coast Guard, has safely rescued 18 out of 22 crew members of the Singaporean-flagged MV Wan Hai 503. The MV had reported an internal container explosion and a resultant major fire onboard. The Indian Navy said that the incident inputs were received at about 9:30 AM yesterday. INS Surat and a Dornier aircraft were immediately deployed by the Indian Navy to render necessary assistance.

First aid has been rendered to the injured crew members and the ship is presently proceeding to New Mangalore for disembarkation and further medical management.

CB/**PALLAVI/0412**

**SHUKLA** **MP-I**
**10.06.2025**
**NIRMALA- GC MEETING**

Union Minister for Finance and Corporate Affairs, Nirmala Sitharaman chaired the 6th meeting of the Governing Council (GC) of the National Investment and Infrastructure Fund Limited (NIIF) in New Delhi yesterday. In the meeting, Finance Minister and other GC members discussed performance and the existing fund of NIIF and key guidance. They also discussed the existing strategy and future vision of NIIF, as an institution going forward, including, the nature and size of next generation of funds to be raised by NIIF and the new avenues for capital raising to be explored.

The GC appreciated NIIF's evolution as a sovereign-linked asset manager and acknowledged the efforts made over the years to build strong partnerships with marquee investors, including, prominent sovereign wealth funds

Recognising NIIF's growing role in mobilising capital into infrastructure and other key sectors of the Indian economy in line with the national priorities, the GC appreciated NIIFs performance and took note of the expansion in its Assets Under Management which has increased to more than 30 thousand crore while catalysing capital of 11,7000 crore.

**CB/RAHISUDDIEN/0417**

**SANJIO** **EP-I** **09-06-2025**

**JITENDRA SINGH-UNESCO FRANCE**

Earth Sciences Minister Dr. Jitendra Singh and the Executive Secretary of the Inter-governmental Oceanographic Commission (IOC) of UNESCO Vidar Helgesen today held bilateral talks at Nice in France focused on the conservation of oceans. The meeting centered around enhancing global ocean observation capabilities, with India expressing its commitment to contribute through both satellite-based technologies and in-situ observation systems. Speaking during the interaction, Dr. Jitendra Singh highlighted India's efforts to improve scientific understanding of the Indian Ocean, particularly in the context of climate studies and monsoon forecasting. He noted that strengthening ocean observation infrastructure

is crucial not only for better climate prediction but also for unlocking the economic potential of the blue economy.

Meanwhile, Mr Helgesen encouraged India to play a more active role in contributing to the IOC's global coordination mechanisms, particularly in the areas of data sharing, ocean services, and regional observation efforts. He said that the conversation underscored the importance of multilateral cooperation in addressing challenges such as sea level rise, marine pollution, and biodiversity loss.

Mr Singh is leading the Indian delegation to the 3rd United Nations Ocean Conference (UNOC3). The high-level conference is being held from 9th to 13th June. It is deliberating on advancing global efforts for the sustainable use of oceans. The conference, co-hosted by France and Costa Rica, brings together heads of state, ministers, scientists, and civil society leaders to discuss ways to accelerate progress on Sustainable Development Goal 14 - to conserve and sustainably use the oceans, seas and marine resources.

During the week, Dr. Singh is expected to participate in a series of multilateral engagements, underlining India's priorities in marine science, capacity building, and equitable access to ocean data.

**<><>PALLAVI/1922 HRS**

**SHUKLA MP-I**

**10-06-2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall and thunderstorms at isolated places over Coastal Karnataka and Interior Karnataka, Kerala, Mahe, Odisha, Rayalaseema, Tamil Nadu Puducherry and Karaikal and the north eastern states today. Parts of Coastal Andhra Pradesh, Andaman and Nicobar Islands, Chhattisgarh,Jharkhand, Marathwada, Rayalaseema and Madhya Maharashtra are also likely to experience thunderstorms with lightning and gusty winds during the next 2 days. The Met Department further predicted heat wave conditions today in parts of Delhi, Haryana, Chandigarh, Jammu and Kashmir, Ladakh, Madhya Pradesh, Punjab, Rajasthan and Uttar Pradesh. IMD said hot and humid weather is very likely at isolated places over Bihar, Coastal Andhra Pradesh and Gangetic West Bengal today.

**PRIYA/0604**

**SHUKLA::ANJALI MP-I 10.06.2025**

**REV. KACHIGUDA RAILWAY STATION**

Union Coal and Mines Minister and Telangana BJP State president G. Kishan Reddy has inaugurated the newly installed façade lighting at Kacheguda railway station in Hyderabad last evening. Kachiguda is a Gothic-style structure built in 1916 during the Nizam era. The historic station has been illuminated with 785 fixtures, installed by the ministry of tourism at a cost of 2.23 crore rupees. Speaking on the occasion, the Minister said the enhanced lighting will allow thousands of daily commuters to better appreciate the architectural heritage of the station and will enhance the visual appeal of the central city area. He also noted that the station uses green energy, contributing to environmental sustainability. Modernisation works under the Amrit Bharat Railway Station scheme are underway at Kacheguda station, with an investment of over 421 crore rupees.

**Earlier in the day, at a preparatory meeting for International Yoga Day, the Coal Mines Minister urged school teachers to act as yoga ambassadors. This year's main celebration will be held at Lal Bahadur Stadium on June 20, with yoga teachers and practitioners marking the occasion in their respective localities on June 21. Governor Jishnu Dev Varma and former vice president M. Venkaiah Naidu are expected to attend the event.**

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0616**